ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం

వ్యవసాయ వాతావరణ పరిశోధన కేంద్రం

వ్యవసాయ పరిశోధన సంస్థ, రాజేంద్రనగర్, హైదరాబాద్.

బులెటిన్ నెం. XXXV/45/2024

రాష్ట్ర రైతాంగానికి

వాతావరణ ఆధారిత వ్యవసాయ సలహాలు

తేది: 05.06.2024 (బుధవారం) నుండి 09.06.2024 (ఆదివారం) వరకు

గ్రామీణ కృషి మౌసమ్ సేవ పథకం (GKMS Project)

భారత వాతావరణ శాఖ, న్యూఢిల్లీ.

**గత మూడు రోజుల వాతావరణం:**

గడిచిన మూడు రోజులలో రాష్ట్రంలో అక్కడక్కడ తేలికపాటి వర్షాలు కురిసాయి. పగటి ఉష్ణోగ్రతలు 36 నుండి 45 డిగ్రీల సెల్సియస్ మరియు రాత్రి ఉష్ణోగ్రతలు 23 నుండి 33 డిగ్రీల సెల్సియస్ గా నమోదయ్యాయి.

**రాబోవు ఐదు రోజుల వాతావరణ విశ్లేషణ (ఈరోజు మధ్యాహ్నం 1300 గంటల ఆధారంగా):**

హైదరాబాద్ వాతావరణ కేంద్రం వారు అందించిన సమాచారం ప్రకారం రాబోవు ఐదు రోజులలో రాష్ట్రంలో చాలా చోట్ల తేలికపాటి నుండి ఓ మోస్తరు వర్షాలు కురిసే సూచనలున్నాయి. పగటి ఉష్ణోగ్రతలు 32 నుండి 41 డిగ్రీల సెల్సియస్ మధ్య మరియు రాత్రి ఉష్ణోగ్రతలు 20 నుండి 27 డిగ్రీల సెల్సియస్ మధ్య నమోదుకావచ్చు.

**హెచ్చరిక:**

మొదటి రోజు: రాష్ట్రంలోని రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల్ జిల్లాలలో అక్కడక్కడ ఉరుములు మెరుపులు మరియు ఈదురు గాలుల (గాలి వేగం గంటకు 40-50 కి.మీ)తో కూడిన వర్షాలు కురిసే సూచనలున్నాయి.

రాష్ట్రంలోని నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగామ, సిద్ధిపేట, యాదాద్రి భువనగిరి, మెదక్, కామారెడ్డి జిల్లాలలో అక్కడక్కడ ఉరుములు మెరుపులు మరియు ఈదురు గాలుల (గాలి వేగం గంటకు 30-40 కి.మీ)తో కూడిన వర్షాలు కురిసే సూచనలున్నాయి.

రెండవ రోజు: రాష్ట్రంలోని నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగామ, సిద్ధిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల్ జిల్లాలలో అక్కడక్కడ ఉరుములు మెరుపులు మరియు ఈదురు గాలుల (గాలి వేగం గంటకు 40-50 కి.మీ)తో కూడిన వర్షాలు కురిసే సూచనలున్నాయి.

రాష్ట్రంలోని మిగిలిన జిల్లాలలో అక్కడక్కడ ఉరుములు మెరుపులు మరియు ఈదురు గాలుల (గాలి వేగం గంటకు 30-40 కి.మీ)తో కూడిన వర్షాలు కురిసే సూచనలున్నాయి.

మూడవ రోజు: రాష్ట్రంలోని ఆదిలాబాద్, కొమరంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, నల్గొండ, రంగారెడ్డి, వికారాబాద్, సంగారెడ్డి, కామారెడ్డి, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల్ జిల్లాలలో అక్కడక్కడ ఉరుములు మెరుపులు మరియు ఈదురు గాలుల (గాలి వేగం గంటకు 40-50 కి.మీ)తో కూడిన వర్షాలు కురిసే సూచనలున్నాయి.

రాష్ట్రంలోని మిగిలిన జిల్లాలలో అక్కడక్కడ ఉరుములు మెరుపులు మరియు ఈదురు గాలుల (గాలి వేగం గంటకు 30-40 కి.మీ)తో కూడిన వర్షాలు కురిసే సూచనలున్నాయి.

నాలుగవ రోజు: రాష్ట్రంలోని మంచిర్యాల, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్ధిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మొహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల్ జిల్లాలలో అక్కడక్కడ ఉరుములు మెరుపులు మరియు ఈదురు గాలుల (గాలి వేగం గంటకు 30-40 కి.మీ)తో కూడిన వర్షాలు కురిసే సూచనలున్నాయి.

ఐదవ రోజు: రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో అక్కడక్కడ ఉరుములు మెరుపులు మరియు ఈదురు గాలుల (గాలి వేగం గంటకు 30-40 కి.మీ)తో కూడిన వర్షాలు కురిసే సూచనలున్నాయి.

## వాతావరణ ఆధారిత వ్యవసాయ సలహాలు

- **నైరుతి ఋతుపవనాలు రాష్ట్రంలోకి జూన్ 3వ తేదీన ప్రవేశించాయి.**
- **నైరుతి ఋతుపవనాలు రాష్ట్రంలోనికి ప్రవేశించిన తరువాత తేలిక పాటి నేలల్లో 50 నుంచి 60 మి.మీ. మరియు బరువు నేలలో 60 నుంచి 75 మి.మీ వర్షపాతం నమోదైన తరువాత లేదా నేల 15-20 సెం.మీ. లోతు తడిసిన తరువాతనే రైతులు వర్షాధార పంటలైన ప్రత్తి, సోయాచిక్కుడు, మొక్కజొన్న, జొన్న, కంది, పెసర మొదలగు పంటలను విత్తుకోవాలి.**
- **ఉరుములు మరియు మెరుపులతో కూడిన వర్ష సూచనలున్నందున రైతులు విద్యుత్ స్థంబాలు, విద్యుత్ తీగలు మరియు చెరువులు, నీటి కుంటలకు దూరంగా ఉండవలెను.**
- **రాష్ట్రంలో అక్కడక్కడ వివిధ జిల్లాలలో ఉరుములు మరియు మెరుపులతో కూడిన వర్ష సూచనలున్నందున రైతులు చెట్ల క్రింద నిలబడరాదు మరియు పశువులు, గొర్రెలు, మేకలను చెట్ల క్రింద ఉంచరాదు.**
- **కోసిన పంటలను ముందు జాగ్రత్తగా సురక్షిత ప్రాంతానికి తరలించవలెను. మార్కెట్ కు తరలించిన దాన్యం తడవకుండా టార్పాలిస్ తో కప్పి వుంచవలెను.**

- వర్షాధారపు పంటలను సరైన సమయంలో విత్తుకోడానికి విత్తనాలు, ఎరువులు మరియు పురుగు మందులు సేకరించుకోవాలి.
- ఇప్పటి వరకు కురిసిన వర్షాలను ఉపయోగించుకొని రైతులు పచ్చిరొట్ట పైరును (జీలుగ, జనుము మరియు పెసర) వేసుకోవాలి.
- క్రొత్త పండ్ల తోటలు పెట్టడానికి గుంతలు త్రవ్వుకోవాలి.

**వరి**

- నీరు సమృద్ధిగా ఉన్న ప్రాంతాల్లో రైతులు దీర్ఘకాలిక వరి రకాల (140-145రోజులు) నారుమళ్ళు పోసుకోవడానికి ఇది అనువైన సమయం.
- వరిలో 3 గ్రా. కార్బండాజిమ్ మందును కిలో విత్తనానికి కలిపి విత్తనశుద్ధికి చేసుకోవాలి.
- **రైతులు తెలంగాణ సోన (RNR 15048) వరి విత్తనాన్ని జూన్ నెలలో నారుమడి పోసుకోకూడదు.**

**కోళ్ళు**

- అక్కడక్కడ నమోదవుతున్న వేడి వాతావరణాన్ని తట్టుకొనుటకు షెడ్లల్లో ఫ్యాన్లను మరియు ఫాగర్స్ ను అమర్చి షెడ్లను వరిగడ్డితో కప్పి స్ప్రింక్లర్లను అమర్చాలి.
- కోళ్ళు ఎక్కువ మోతాదులో తినుటకు అనుగుణంగా మెత్తటిదాణాను పెట్టి త్రాగుటకు చల్లని నీటిని అందుబాటులో ఉంచాలి.

**పశువులు**

- అక్కడక్కడ నమోదవుతున్న వేడి వాతావరణాన్ని తట్టుకొనుటకు పశువులు, గొర్రెలు మరియు మేకలను నీడలో ఉంచవలెను, తగు విధంగా నీరు మరియు మేతను అందించినట్లయితే పశువుల్లో అధిక ఉష్ణోగ్రతల వలన కలిగే ఒత్తిడి తగ్గుతుంది.
- అధిక ఉష్ణోగ్రతల వలన పాలలో వెన్న శాతం తగ్గకుండా ఉండుటకు పాలిచ్చు ఆవులు మరియు గేదెలకు పూత దశలో ఉన్న పశుగ్రాసాలను మేతగా వేయవలెను.

ప్రధాన శాస్త్రవేత్త (అగ్రానమి)& అధిపతి

# PROFESSOR JAYASHANKAR TELANGANA STATE AGRICULTURAL UNIVERSITY

Agro Climate Research Centre (ACRC),
Agricultural Research Institute, Rajendranagar, Hyderabad-30.

Bulletin No. XXXV/45/2024

# WEATHER BASED AGROMET ADVISORIES FOR TELANGANA STATE

FROM DATE: 05.06.2024(Wednesday) TO 09.06.2024 (Sunday)

Grameen Krishi Mausam Seva (GKMS Project)

INDIA METEOROLOGICAL DEPARTMENT, NEW DELHI.

## Weather details of past 3 days:

During last three days, light rains occurred at isolated places over different parts of the State. The maximum and minimum temperatures ranged between 36$^{o}$C to 45$^{o}$C and 23$^{o}$C to 33$^{o}$C respectively.

## Weather forecast for the next 5 days (Based on today's forecast at 1300 hrs):

As per the forecast received from Meteorological Centre, Hyderabad, light to moderate rains or thundershowers very likely to occur at many places over different parts of the state during next five days. The maximum and minimum temperatures are likely to range between 32$^{o}$C to 41$^{o}$C and 20$^{o}$C to 27$^{o}$C respectively.

## Warnings:

Day 1: Thunderstorm with rain accompanied with Lightning and gusty winds (40-50 kmph) very likely to occur at isolated places in Rangareddy, Hyderabad, Medchal Malkajgiri, Vikarabad, Sangareddy, Mahabubnagar, Nagarkurnool, Wanaparthy, Narayanpet, Jogulamba Gadwal districts of Telangana.

Thunderstorm with rain accompanied with Lightning and gusty winds (30-40 kmph) very likely to occur at isolated places in Nizamabad, Jagtial, Rajanna Sirsilla, Karimnagar, Peddapalli, Jayashankar Bhupalpally, Mulugu, Bhadradri Kothagudem, Khammam, Nalgonda, Suryapet, Mahabubabad, Warangal, Hanamkonda, Jangaon, Siddipet, Yadadri Bhuvanagiri, Medak, Kamareddy districts of Telangana.

Day 2: Thunderstorm with rain accompanied with Lightning and gusty winds (40-50 kmph) very likely to occur at isolated places in Nizamabad, Jagtial, Rajanna Sirsilla, Karimnagar, Peddapalli, Mahabubabad, Warangal, Hanamkonda, Jangaon, Siddipet, Yadadri Bhuvanagiri, Rangareddy, Hyderabad, Medchal Malkajgiri, Vikarabad, Sangareddy, Medak, Kamareddy, Mahabubnagar, Nagarkurnool, Wanaparthy, Narayanpet, Jogulamba Gadwal districts of Telangana. Thunderstorm with rain accompanied with Lightning and gusty winds (30-40 kmph) very likely to occur at isolated places in remaining districts of Telangana.

Day 3: Thunderstorm with rain accompanied with Lightning and gusty winds (40-50 kmph) very likely to occur at isolated places in Adilabad, Kumarambheem Asifabad, Mancherial, Nirmal, Nizamabad, Nalgonda, Rangareddy, Vikarabad, Sangareddy, Kamareddy, Mahabubnagar, Nagarkurnool, Wanaparthy, Narayanpet, Jogulamba Gadwal districts of Telangana. Thunderstorm with rain accompanied with Lightning and gusty winds (30-40 kmph) very likely to occur at isolated places in remaining districts of Telangana.

Day 4: Thunderstorm with rain accompanied with Lightning and gusty winds (30-40 kmph) very likely to occur at isolated places in Mancherial, Nizamabad, Jagtial, Rajanna Sirsilla, Karimnagar, Peddapalli, Jayashankar Bhupalpally, Mulugu, Bhadradri Kothagudem, Khammam, Nalgonda, Suryapet, Mahabubabad, Warangal, Hanamkonda, Jangaon, Siddipet, Yadadri Bhuvanagiri, Rangareddy, Hyderabad, Medchal Malkajgiri, Vikarabad, Sangareddy, Medak, Kamareddy, Mahabubnagar, Nagarkurnool, Wanaparthy, Narayanpet, Jogulamba Gadwal districts of Telangana.

Day 5: Thunderstorm with rain accompanied with Lightning and gusty winds (30-40 kmph) very likely to occur at isolated places in all districts of Telangana.

# Weather based Agromet Advisories

- Southwest monsoon has entered some parts over Telangana state on 03rd June.
- Take-Up sowing of rainfed crops like Cotton, Soybean, Maize, Jowar, Redgram, Greengram, Cotton etc., only after receiving cumulative rainfall of 50-60 mm in light soils and 60-75 mm in heavy soils or the soil should be wet up to top 15-20 cm after start of South-West monsoon rains in the State.
- In view of the thunderstorm accompanied with lightning forecast, farmers are advised not to stand under the trees and don't allow the Cattle / Goats / Sheep's to take shelter under trees.
- In view of the thunderstorm accompanied with lightning forecast, move away from water bodies, electric poles and wires.
- Transport the harvested produce to the safe places or cover with tarpaulins.
- Advised to procure and keep ready the seed, fertilizers and pesticides for timely sowing of rainfed crops.
- Farmers are advised to go for in-situe green manuring (Dhaincha, Sunhemp and Greengram) using recent rains.
- Dig the pits for planting new orchards.

**Rice**

- Under assured irrigation farmers are advised to raise rice nurseries of long duration (140-145days) varieties.
- Paddy seed should be treated with Carbendazim @ 3g per kg seed.
- **Month of June is not optimum for raising paddy nurseries using Telangana Sona (RNR 15048) variety**.

**Poultry**

- Protect the poultry birds (high maximum temperatures recorded at isolated places) by arranging fans and foggers in sheds, cover the sheds with paddy straw and arrange sprinklers.
- Feed poultry birds with wet mash to increase the feed intake and provide cool water for drinking.

**Cattle**

- In view of high maximum temperature at isolated places, keep the Animals, Sheep and Goat under shade and feed the animal with proper nutrition and water reduce the heat stress on animal.
- Feed the livestock with green fodder to increase the fat content in the milk during the high maximum temperature.

Principal Scientist (Agro) & Head
Agro Climate Research Centre (ACRC),
PJTSAU, Rajendranagar, Hyd-30.